### టీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



బీఆర్ఎస్ పార్టీలో చేరిన బాచారం కాంగ్రెస్ కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 1: మండల పరిధిలోని బాచారంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరారు. దీనితో వారికి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నాగరాజు మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరే వారికి తగిన గుర్తింపుతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అందిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యే బీరం గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మసన్న సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బాల మల్లయ్య తదితరులు ఉన్నారు.

### సంక్షేమ పథకాలు ఇంటింటా వివరించాలి

పాన్‌గల్, నవంబర్ 1: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటా వివరించాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాముయాదవ్, రైతుబంధు మండల కన్వీనర్ వెంకటయ్య నాయుడు అన్నారు. బుధవారం విలేరులతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల అభివబుద్దే బీఆర్ఎస్ పార్టీ అజెండా భావించి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. అమూల్యమైన ఓటును పేదలు, మహిళలు, రైతులు, మహిళల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తనిఖీలు ముమ్మరం



కొల్లాపూర్ వద్ద ఆర్టీసీ బస్సులో పోలీసుల తనిఖీలు, వీడియో చిత్రీకరణ

కొల్లాపూర్, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో పోలీసులు  తనిఖీలు ముమ్మరం చేశారు. కొల్లాపూర్ పట్టణ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలను సైతం బుధవారం పోలీసులు క్షుణంగా తనిఖీలు చేశారు. దీన్ని వీడియో చిత్రీకరణ చేశారు. అక్రమంగా మద్యం, డబ్బు రవాణా జరుగకుండా పకడ్బందీగా చర్యలను చేపట్టారు.కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘం,జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలను ముమ్మరంగా చేపట్టారు.

### ఎక్సైజ్ దాడులు : పలువురిపై కేసులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 1: మండల పరిధిలోని మారెడుమాన్‌దిన్నెతండా, చంద్రబండ తండా గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి బెల్లం ఊటను ధ్వంసం చేసి, సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీటీఎఫ్‌సీఐ పరమేశ్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారా కాసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో మద్యం సారా అమ్మితే, వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



చంద్రబండ తండాలో సారాను కింద పోసిన ఎక్సైజ్ అధికారులు

# కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

- **బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలి**
- **ఎమ్మెల్యే బీరం సతీమణి విజయమ్మ**



బీరం విజయమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వెలగొండ గ్రామ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు

చిన్నంబావి, నవంబర్ 1: కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని, బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి సతీమణి బీరం విజయమ్మ అన్నారు. బుధవారం మండలం లోని వెల గొండ గ్రామానికి చెందిన 50 మంది వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి విజయమ్మ గులాబీ కండువాలు వేసి ఆహ్వానించారు. ముందుగా ఆమెకు గ్రామ మహిళలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధిలో వెనుకబడిన నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అభివృద్ధిపథంలో తీసుకెళ్తున్నారని అన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తున్నారని, చిన్నంబావి మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని అన్నారు. మరో సారి ఆయనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు. మండల ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, అందుకు ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, బీఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, వెంకట్‌రెడ్డి, జయగౌడ్, శరత్‌రెడ్డి, డేగ శేఖర్, ఉగ్ర నరసింహ, నారాయణ, గ్రామస్తులు ఉన్నారు.

## ఖాళీ అవుతున్న కాంగ్రెస్ శిబిరం

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 1: ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ ఖాళీ అవుతోంది. కొల్లాపూర్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేసి రాహుల్‌గాంధీని పిలిపించినా సభాప్రాంగణం నుంచి ప్రజలు బయటకు రావడంతో వారిని సభలో కూర్చోబెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు విశ్వప్రయత్నం చేసినా లాభం లేకుండా పోయింది. ఉమ్మడి పాలమూరు జిల్లా అచ్చంపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, అలంపూర్, గద్వాల, జడ్చర్ల, మహబూబ్‌నగర్, కల్వకుర్తిల నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు మీటింగ్‌కు కార్యకర్తలను తరలించారు. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి కేవలం 20వేల లోపుమాత్రమే జనాలు వచ్చారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంచనా వేసుకున్నారు. అంటే కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పరిస్థితి ఏమిటో అర్థం అవుతుంది. మీటింగ్ జరిగే రోజు ఉదయం జగదీశ్వర్ రావు అనుచర వర్గం సమావేశం ఏర్పాటు చేసుకొని బహిరంగ సభకు హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కార్యకర్తలకు, నాయకులను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడతో ముందుకెళ్తున్న జూపల్లిని ఓడించడమే లక్ష్యంగా పని చేస్తామని జగదీశ్వర్‌రావు అనుచరవర్గంతో పాటు, పాత కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. 19 ఏండ్లు ప్రజాప్రతినిధిగా పనిచేసి కొల్లాపూర్‌ను అభివృద్ధి చేయని జూపల్లికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదమని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.  జూపల్లి కృష్ణారావు అభివృద్ధి నిరోధకుడని, అందుకే ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నామని అంటున్నారు. పాన్‌గల్, వీపనగండ్ల, చిన్నంబావి, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కొల్లాపూర్ మండలాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోని జగదీశ్వర్‌రావు వర్గం, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ప్రారంభం కంటేముందే మీటింగ్ వచ్చిన కార్యకర్తలు ఇండ్లకు తిరుగుముఖం పట్టారు.



మంగళ వారం నాటి కాంగ్రెస్ మీటింగ్ నుంచి మధ్యలోనే తిరిగి ఇండ్లకు వెళ్లిపోతున్న మహిళలు

## మొసలిని బంధించిన యువకులు

అమరచింత, నవంబర్ 1: పట్టణ శివారులోని మరికల్ ప్రధాన రహదారిపై అర్ధరాత్రి భారీ మొసలి సంచరించడంతో ఇద్దరు యువకులు మోటర్‌బైక్‌లపై వెల్తుడంగా పనిపించడంతో మొబైల్ లైట్ల వెలుతురులో మొసలిని తాళ్లతో బంధించిరని అమరచింత ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి అమర చింత పెద్ద చెరువు నుంచి 11, 32 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మీదుగా దాదాపు పది అడుగుల పొడవు, మూడు క్వింటాల్‌కు పైగా బరువు ఉన్న భారీమొసలి రోడ్డు దాటుతుండగా అటుగా సొంత గ్రామం పాంరెడ్డిపల్లెకు మోటర్‌బైక్‌పై వెళ్తున్న వాల్మీకి రాజు, వెంకటేశ్ తళ్లతో మొసలిని బంధించి మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నాగభూషణంగౌడ్, పోలీసులకు సమాచారం అందించారని, ఈవిషయం జిల్లా కేంద్రంలో అధికారులకు తెలుపగా, డీఎఫ్ఓ ఆదేశంతో స్నేక్ సొసైటీ సభ్యులు కృష్ణసాగర్, గోపాల్, నరేందర్ అమరచింతకు చెరుకుని మొసలిని యువకుల సహాయంతో వాహనంలో తీసుకెళ్లి మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో వదిలివేశారు.

# సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- **నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు**



కొల్లాపూర్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం

కొల్లాపూర్, నవంబర్ 1: ఈనెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్ తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాల్లో 269 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఇందులో 121 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 121మంది మైక్రోఅబ్జర్వర్లు ఉంటారని, అదనంగా మరో 20 మంది రిజర్వుతో కలిపి 141మంది ఉంటారని తెలిపారు. 202 పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ప్రతికేంద్రంలో ఏవో, ఏపీవో, ముగ్గురు క్లర్కులు ఎన్నికల విధుల్లో ఉంటారని, 323మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 323 సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, క్లర్కులు అన్ని పోలింగ్ కేంద్రాలకు 1,617మంది విధుల్లో ఉంటారని తెలిపారు. ఐదు మోడల్, మరో ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒకటి దివ్యాంగులకు, మరోటి యంగ్ ఓటర్ల కోసం కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. కాగా నియోజకవర్గంలో మొత్తం 2,29,399 ఓటర్లు ఉండగా ఇందులో పురుష ఓటర్లు 1,16,975,మహిళా ఓటర్లు 1,12,420 మంది,ఇతరులు నలుగురు ఉన్నారు. అభ్యర్థులు నామినేషన్లు వేసే కొల్లాపూర్ మండల తాసీల్దార్ కార్యాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కార్యాలయం బయట గోడకు నోటీస్ బోర్డును సైతం ఏర్పాటు చేసి ఉంచారు.